ప్రజాశక్తి

మంగళవారం 28 జనవరి 2025 · 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

'చిన్న' గుండెకు భరోసా

- చిన్నారులకు కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స
- స్క్రీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ తమీమ్అన్సారియా



వైద్యపరీక్షలకు వచ్చిన చిన్నారిని ఆప్యాయంగా పలకరిస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చిన్న పిల్లల గుండెలకు అధికార యంత్రాంగం చేయూత నివ్వనుంది. రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం, బంగారు బాల్యం చిన్న పిల్లలకు భరోసా ఇవ్వనున్నాయి. పుట్టుకతో గుండె జబ్బులతో పుట్టిన పిల్లలకు కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా చికిత్సలను అందించనున్నారు. పుట్టుకతో గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు చెన్నై అపోలో హాస్పిటల్‌లో వైద్య చికిత్సలు అందించనున్నారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల బాల భవిత కేంద్రంలో జరుగుతున్న గుండె జబ్బులు(పుట్టుకతో) స్క్రీనింగ్ క్యాంపును కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా స్క్రీనిం గ్ చేసిన వారికి ఈ క్యాంప్స్ నిర్వహిస్తున్నారు. సోమవారం 60 మందికి స్క్రీనింగ్ చేయగా వీరిలో తొమ్మిది మందికి చికిత్స అవసరమని అపోలో వైద్యులు తేల్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ తొలి దశలో జబ్బును గుర్తించి స్క్రీనింగ్ కోసం ముందు వచ్చారన్నారు. చిన్న పిల్లల గుండె జబ్బుల చికిత్సకు చెన్నై అపోలో హాస్పిటల్‌తో ఒప్పందం జరిగిందని, వైద్యుల పర్యేక్షణలో ప్రస్తుతం స్క్రీనింగ్ జరుగుతుందన్నారు. స్క్రీనింగ్ అనంతరం వారికి అవసరమైన చికిత్స అపోలో వారు అందిస్తారని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి గ్రామాల్లో వైద్య సిబ్బందికి పిల్లల సమస్యలు తెలియజేస్తే వారు స్క్రీనింగ్ కోసం పంపిస్తారని తెలిపారు. స్క్రీనింగ్, ▶ 2లో

హామీల అమలుకు
నిధులొచ్చేనా.?

- జిల్లా ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా సమగ్రాభివృద్ధికి నిధులు శూన్యం
- నేడు బాపట్ల జిల్లా అభివృద్ధి మండలి సమావేశం



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే సమగ్ర ప్రణాళికతో పాటు నిధులు కూడా అవసరం. స్వర్ణాంధ్ర విజన్-2047 అంటూ జిల్లా అభివృద్ధి కోసం విజన్-2029 రూపొందించి ఎన్ని ప్రణాళికలు రచించినా తదనుగుణంగా నిధులు విడుదల కాకపోతే ఫలితం శూన్యం. జిల్లా ఏర్పడిన గత మూడేళ్ల కాలంలో జిల్లా అభివృద్ధి మండలి(డిఆర్‌సి) సమావేశాలు ఎన్ని జరిగినా మంత్రులుగా ఉన్న వారు ఎన్ని హామీలు ఇచ్చినా తదనుగుణంగా నిధులు మాత్రం మంజూరు కాకపోవడంతో జిల్లా సమగ్రాభివృద్ధి ఎండమావిగానే ఉంది.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా నిధులు విడుదల కావడం కష్టంగా మారడంతో డిఆర్‌సి అనేది ఆచరణలో మొక్కుబడి సమావేశంగా మారుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మంగళవారం నాడు రెండోసారి జరుగనున్న డిఆర్‌సి సమావేశం ద్వారా జిల్లాకు మేలు జరుగుతుందా.? అని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు. జిల్లా ఏర్పడిన అనంతరం గత వైసిపి ప్రభుత్వ హయాంలో మూడు పర్యాయాలు మాత్రమే డిఆర్‌సి సమావేశాలు జరిగాయి. కానీ సదరు సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల మేరకు నిధులు వచ్చిన దాఖలాలు లేవు. గడిచిన కాలంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విషయమై నిధుల కొరత జిల్లాను పీడించింది. ఈ కారణంగా నేటికి కూడా జిల్లా బాలారిష్టాలు దాటింది లేదు. పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నూతనంగా జిల్లాలను ఏర్పాటు చేశారు గానీ జిల్లా కేంద్రంలో మౌళిక సదుపాయాల కల్పన అనేది నేటికీ జరగలేదు. జిల్లా ఏర్పడ్డాక అందుబాటులో ఉన్న మానవ వనరుల కేంద్ర భవనాలు, క్వార్టర్లలో జిల్లా కార్యాలయాలు కొన్నింటిని ఏర్పాటు చేశారు. జిల్లాకు వచ్చిన అధికారులు తమకు ఎక్కడ భవనాలు దొరికితే అక్కడ జిల్లా కార్యాలయాలు పెట్టారు. జిల్లా ఏర్పాటుకు అనుగుణంగా నిధులు విడుదల కాలేదు. నూతనంగా జిల్లా కార్యాలయ భవనాల కోసం నిధులు అవసరం. జిల్లా సమగ్రాభివృద్ధి చెందాలంటే రవాణా, విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు లాంటి రంగాలపై దృష్టి పెట్టాలి. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం జరగాలి. కొత్త ప్రాజెక్టుల సంగతి ఎలా ఉన్నా మంజూరయిన పనులనయినా పూర్తి చేయగలిగితే జిల్లా ప్రజలకు మేలు ▶ 2లో



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి 5లో



తులసీబాబును ఎస్పీ ఆఫీస్‌కు తీసుకెళ్తున్న దృశ్యం

పోలీస్ కస్టడీకి తులసీబాబు 8లో



కనిగిరిలో విద్యార్థులకు భోజనం వడిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర, మంత్రి స్వామి

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత 5లో

చివరి ఆయకట్టు వరకు
నీటిని అందించడమే లక్ష్యం

- నీటి సంఘాల పదవులు అలంకరణ కాదు..బాధ్యత
- గుండ్లకమ్మను నిర్వీర్యం చేశారు..
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి- అద్దంకి

రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా... సమస్యలు తలెత్తకుండా... చివరి ఎకరం వరకూ సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, నీటి సంఘాల సభ్యులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, జలవనరుల శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సంఘాల పదవులు అనేవి అలంకరణ కాదని, అది ఒక బాధ్యత అని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యతతో ఇచ్చిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. సుమారు వెయ్యి మంది వరకు ఉన్న సాగునీటి సంఘాల సభ్యులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తే.... దాదాపు 1.75 లక్షల ఎకరాలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా సాగునీరు అందుతుందని తెలిపారు. సాగునీటి సమస్యలతో రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టం చేశారు.

గుండ్లకమ్మను నిర్వీర్యం చేసి... ఇసుక దోచేసి..

గడిచిన ఐదేళ్ల కాలంలో సాగునీటి వ్యవస్థను జగన్‌మోహన్‌రెడ్డి నిర్వీర్యం ▶ 2లో

న్యాయం జరగదేమోనని..

- జిల్లా పోలీసు కార్యాలయంలో.. మహిళ ఆత్మహత్యాయత్నం
- జిజిహెచ్‌కు తరలించిన పోలీసులు



చికిత్స పొందుతున్న సౌభాగ్యమ్మ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తమ కుటుంబసభ్యులు స్థలం డాక్యుమెంట్లు లాక్కోవటం.. తనకు న్యాయం జరగదనే మనస్తాపంతో ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఎలుకల మందు తిన్న ఆ మహిళ ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలో పడిపోవడంతో పోలీసులు అంబులెన్స్‌లో ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. ఒంగోలు రిమ్స్‌లో ఆ మహిళ చికిత్స పొందుతోంది.

వివరాలు పరిశీలిస్తే.. త్రిపురాంతకంకు చెందిన పేరం సౌభాగ్యమ్మ(55)కు ఒక సోదరి, ముగ్గురు సోదరులు ఉన్నారు. 15 ఏళ్ళ క్రితం భర్త నుంచి విడాకులు తీసుకొని త్రిపురాంతకంలో ఉంటోంది. సౌభాగ్యమ్మ కూలి పనులు చేసుకుంటూ కూడబెట్టిన డబ్బుతో 2.5 సెంట్ల స్థలం కొనుక్కుంది. సౌభాగ్యమ్మ సోదరుడు ఒకరు మృతి చెందగా, మరొకరు గుంటూరులో, ఇంకొకరు త్రిపురాంతకంలో ఉంటున్నారు. ఓ సోదరుడి కుమారుడు వాసు ఆమె ఇంటి స్థలం డాక్యుమెంట్లను దౌర్జన్యంగా ▶ 2లో

హామీల అమలుకు నిధులొచ్చేనా.?

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుంది.

జిల్లా కేంద్రంలో రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల, 300 పడకలతో బోధనాసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు పునాదుల్లోనే ఆగిపోయాయి. బాపట్ల, చీరాలలో ప్రాంతీయ వైద్యశాలలున్నాయి. కానీ అత్యవసర వైద్యసేవల కోసం గుంటూరు లేదా విజయవాడ వెళ్లాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో అన్ని సౌకర్యాలతో జిల్లా వైద్యశాల ఏర్పాటు కావాల్సి ఉంది. నిధులు విడుదల కాక మెడికల్ కళాశాల పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వంలో అయినా ఈ పనులు పూర్తి చేయాల్సి ఉంది. జిల్లాలోని నిజాంపట్నం వద్ద రూ.451 కోట్ల అంచనాలతో నిర్మాణం చేపట్టిన ఫిషింగ్ హార్బర్ పనులు సగంలోనే ఆగిపోయాయి. చీరాల, వాడరేవు సముద్ర తీరంలో మరో రూ.450 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కానీ నేటికీ పనులు ప్రారంభం కాలేదు. జిల్లాలోని నిజాంపట్నం దిండి వద్ద సమీకృత ఆక్వా పార్కు నిర్మాణానికి రూ.187 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇందుకు కాలసిన 192 ఎకరాల స్థల సేకరణ జరిగింది. పనులు ప్రారంభించాల్సి ఉంది. రెండు హార్బర్లు, ఆక్వా పార్కు నిర్మాణాలు పూర్తి చేయడం ద్వారా ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. కానీ ఈ పనులు కూడా నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. జిల్లాలో 74 కిలోమీటర్ల మేర సముద్రతీరం ఉంది. సూర్యలంక నుంచి వాడరేవు, రామాపురం, చినగంజాం వరకు తీరంలో పర్యాటక రంగం అభివద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టాల్సి ఉంది. జిల్లాలో ప్రకృతి సిద్ధమైన మడ అడవులు ఉన్నాయి. తీరంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో రీసార్టుల ఏర్పాటు ద్వారా మరింతగా ఆదాయం సమకూరుతుంది. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించారు గానీ నిధులు మంజూరయిన పరిస్థితి లేదు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు మౌలిక వసతులు కల్పించి, చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు కృషి జరగాలి. ఎన్నికల్లో హామీ మేరకు చీరాలలో చేనేత పార్కు నిర్మాణం చేపట్టి చేనేత వత్తిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి. తద్వారా చేనేత రంగంలో పనులు కల్పించాలి. చేనేత క్లష్టర్లను నేతన్నలకు అందుబాటులోకి తేవాల్సి ఉంది. ఈ ప్రాంతంలో నిల్వ ఉండిపోయిన చేనేత ఉత్పత్తులను ప్రభుత్వం ఆప్కో ద్వారా కొనుగోళ్లు జరపాలి. జిల్లా కేంద్రం బాపట్లకు ప్రజలు వచ్చేందుకు వీలుగా నియోజకవర్గ కేంద్రాలు ముఖ్యమైన గ్రామాల మీదుగా ఆర్‌టిసి బస్సు సర్వీసులు నడపాలి.

కాలువలకు మరమ్మతులు లేక..

ప్రతి సంవత్సరం తుఫానులు, భారీవర్షాల కారణంగా పంటలు మునిగి రైతులు కోట్ల రూపాయల మేరకు నష్టపోతున్నారు. పంట కాలువలు, మురుగుకాలువల్లో విపరీతంగా తూడు కాడ పెరిగిపోయింది. గడిచిన కాలమంతా కాలువల్లో పూడికలను తీయలేదు. కూటమి ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు కానీ పనులు జరిగిన పరిస్థితి లేదు. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన గ్రామ సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల భవనాలు వివిధ దశల్లో నిలిచిపోయాయి. వీటిని పూర్తి చేసి వినియోగంలోకి తేవాల్సి ఉంది. జిల్లాలో జలజీవన్ మిషన్ పథకం కింద గ్రామాల్లో మంచినీటి కుళాయిల ఏర్పాటు పనులు నిధుల లేమిలో నిలిచిపోయాయి. జిల్లాలో పలు నియోజకవర్గాల పరిధిలో ఎత్తిపోతల పథకాలు సక్రమంగా పనిచేయడం లేదు. కొన్ని నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని అందుబాటులోకి తెచ్చేందుకు నిధులు విడుదల చేయాలి. గుంటూరు ఛానల్ విస్తరణ పనుల కోసం నిధులు మంజూరు అయినట్లు చెబుతున్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ జరిగితే 25 వేల ఎకరాలు సాగులోకి వస్తాయి. తాగునీరు లభిస్తుంది. ఛానల్ పనులు ప్రారంభించాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పుకున్న ఉచిత ఇసుక విధానం అమలు కావడం లేదు. జిల్లా ప్రజలకు ఇసుక ఇక్కట్లు తప్పడం లేదు. మంగళవారం జరగనున్న జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో జిల్లా సమగ్రాభివృద్ధి కోసం తగిన నిధులు విడుదల చేసే దిశగా సాగాలని ప్రజలు కోరుతున్నారు.

న్యాయం జరగదేమోనని..

(మొదటిపేజీ తరువాయి)

లాక్కుకున్నారు. స్థలం జోలికి వస్తే చంపుతానని బెదిరించారు. ఈ విషయమై త్రిపురాంతకంలో పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. దీంతో సోమవారం ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌కు ఆమె హాజరయ్యారు. ఎలుకల మందు తిన్న ఆమె స్పృహ తప్పి.. పడిపోవటంతో పోలీసులు హుటాహుటిన ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. ఒంగోలు రిమ్స్ ఐసియులో ఆమె చికిత్స పొందుతోంది. సౌభాగ్యమ్మ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని జిజిహెచ్ వైద్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా పేరం సౌభాగ్యమ్మ మీడియాతో మాట్లాడుతూ తాను కష్టపడి దాచుకున్న డబ్బుతో స్థలం కొనుకున్నానని, మేనల్లుడు వాసు స్థలం డాక్కుమెంట్లు లాక్కొన్నాడని, స్థలంలోకి వస్తే చంపుతానని బెదిరిస్తున్నాడని వాపోయారు. స్థలం డాక్యుమెంట్లు ఇప్పించాలని, తనకు సోదరులు, అతని కుమారుడు నుంచి ప్రాణహాని ఉందని, వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చివరి ఆయకట్టు వరకు..

నీటిని అందించడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని ఆరోపించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టును నిర్వీర్యం చేయడమే కాకుండా... గేట్లు విరగొట్టి... ఇసుక దోపిడీకి పాల్పడిన చరిత్ర జగన్ ప్రభుత్వానిదే అన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక రాష్ట్రంలోనూ విరిగిన ప్రాజెక్టుల గేట్లను యుద్ధ ప్రాతిపదికన బిగించి రైతుల సాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని అన్నారు. సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని సాగునీటి సంఘాల సభ్యులు రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ సీజన్ మొదలయ్యే సరికి జంగిల్ క్లియరెన్స్‌తో పాటు కాలువల మరమ్మతులు పూర్తి చేయాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని సాగునీటి సమస్యలను ఫొటోలు తీసి సమస్య పరిష్కారమయ్యే విధంగా జల వనరుల శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

'చిన్న' గుండెకు భరోసా

(మొదటిపేజీ తరువాయి)

చికిత్స కోసం వచ్చే వారికీ ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. బంగారు బాల్యంలో భాగంగా ఈ స్క్రీనింగ్‌కి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు ముందుకు రావాలని, ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌బిఎస్‌కె), బంగారు బాల్యం ప్రోగ్రామ్స్ ద్వారా చిన్న పిల్లలలో(4 డిఎస్) పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగదలతో లోపం వంటి (32 రకాల వ్యాధులు లేదా రుగ్మతలు) వాటికి ఉచితంగా స్క్రీనింగ్ చేసి ఎంత ఖర్చు అయినా చికిత్స అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిఎం, హెచ్ఒ డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, డిఐసి నోడల్ అధికారి డాక్టర్ భగీరథి, జిజిహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్, సిఎస్ఆర్ ఎంఒ డాక్టర్ మాధవీలత, అపోలో హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అరుణ్ విజయ్, మెడికల్ ఆఫీసర్ ప్రీతమ్, పీడియాట్రిషన్ డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, తెనాలి
I.A. no. 504/2024 O.s. no. 187/2015

చల్లపల్లి సంతోషమ్మ .... పిటీషనర్/ ప్లెయింటిఫ్
మరియు
కట్టుపల్లి సుమన్ .... డిఫెండెంట్ / రెస్పాండెంట్

పబ్లిక్ నోటీసు

పై నెంబరు గల దావాలో రెస్పాండెంట్ (కట్టుపల్లి సుమన్, తండ్రి : సుబ్బారావు, చందోలు గ్రామం, పిట్టలవానిపాలెం మండలం, బాపట్ల జిల్లా)కి ఎన్నిసార్లు కోర్టు నుండి నోటీసులు పంపినా, మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు ఈ ప్రకటన ద్వారా I.A. No. 504/2024 లో మీకు నోటీసులు జారీ చేయడమైనది. కావున ది. 29-01-2025వ తేదీన తెనాలి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు గానీ, మీ తరఫున వకీలు గాని హాజరై ఎటువంటి ఆక్షేపణలు వున్నా తెలియజేసుకోవలసినదిగా కోరడమైనది. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానం జరుగును.

వాయిదాతేది : 29-01-2025

ఇట్లు
కనపర్తి రాజారత్నం,
అడ్వకేట్, తెనాలి.
సెల్ : 83283 92167

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, తెనాలి
I.A. No. 505/2024 O.s. no. 187/2015

చల్లపల్లి సంతోషమ్మ .... పిటీషనర్/ ప్లెయింటిఫ్
మరియు
కట్టుపల్లి సుమన్ .... డిఫెండెంట్ / రెస్పాండెంట్

పబ్లిక్ నోటీసు

పై నెంబరు గల దావాలో రెస్పాండెంట్ (కట్టుపల్లి సుమన్, తండ్రి : సుబ్బారావు, చందోలు గ్రామం, పిట్టలవానిపాలెం మండలం, బాపట్ల జిల్లా)కి ఎన్నిసార్లు కోర్టు నుండి నోటీసులు పంపినా, మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు ఈ ప్రకటన ద్వారా I.A. No. 505/2024 లో మీకు నోటీసులు జారీ చేయడమైనది. కావున ది. 29-01-2025వ తేదీన తెనాలి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో ఉదయం 10-30 గం.లకు మీరు గానీ, మీ తరఫున వకీలు గాని హాజరై ఎటువంటి ఆక్షేపణలు వున్నా తెలియజేసుకోవలసినదిగా కోరడమైనది. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానం జరుగును.

వాయిదాతేది : 29-01-2025

ఇట్లు
కనపర్తి రాజారత్నం,
అడ్వకేట్, తెనాలి.
సెల్ : 83283 92167

సీఎం దావోస్ పర్యటన విజయవంతం: ఎమ్మెల్యే బీఎన్



ఎమ్మెల్యే విజయకుమార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతమ యిందని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్ అన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటిని పరిచయం చేసి తెలుగు వారి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని నేడు మరో ఇన్నోవేషన్ కు చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ఏఐ రంగానికి ప్రోత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో భేటీ అయ్యారని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా ఎముకలను కొరికే చలిని సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుక రావడానికి దావోస్ నడివీధుల్లో సీఎం చంద్రబాబు ఐటీ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలను ఇస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు.

PASSPORT LOST

Passport was lost in bike, I was travelling from kothapatnam bus stand to Railway Station,Ongole bearing number is **N9653774** issued on the name of **VEJENDLA VENKATA JAGADEESH** S/o.**SUBBA RAJU,** R/o.D.No.7-5-9, Mangamuru Road, Ongole, Prakasam District, A.P. If anyone find it, please inform at the following mobile number immediately - **9550703372**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), బాపట్ల వారి కోర్టులో
OS.NO: 125/2013

Between
సయ్యద్ వలి ..... వాది
Vs
పులుగుపాటి భూషణం మరియు ఇతరులు
... ప్రతి వాదులు

To
D3) syed malim bi,W/o Dharshini,aged about 45 years ,Muslim,R/o Cheruvu Jammula Palem,near 1St bus stand,Bapatla Mandal.

పై నెంబరు దావాలో మీరు మూడవ ప్రతి వాదియై ఉన్నారు. మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 10/02/25 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ .గం.10:30 నిలకు పై తెలిపిన కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ : 10/02/2025

ఇట్లు
పి.రఘురాం
అడ్వకేట్, బాపట్ల.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 212/2024

Between:-
కొమర్నేని వేణుబాబు .... వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం ..... ప్రతివాది

To
మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం.12-31, పర్చూరు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.06-02-2025న ఉ. 10-30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలుగారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని ఎడల మీపరోక్షము నందు దావాను విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది: 06-02-2025
పర్చూరు
ది:27-01-2025

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అయిన యిమ్మిడి శెట్టి శ్రీను S/o వెంకటేశ్వర్లు R/o గానుగ పాలెం, ఒంగోలు పట్టణం, ప్రకాశం జిల్లా అను వారు యిచ్చిన సంజాయిషీ మేరకు,

నా క్లయింటు అయిన యిమ్మిడి శెట్టి శ్రీను S/o వెంకటేశ్వర్లు అను వారు 1. గారా సుబ్బారావు గారి భార్య వెంకట పూర్ణ సరోజ. 2. నర్రావుల శ్రీనివాసరావు భార్య అమరేశ్వరి 3. నర్రావుల ఏడుకొండలు గారి భార్య సునీత అను వారులకు రిజిస్టరు సెటిల్మెంట్ దస్తావేజు నంబరు 10908/2014 ద్వారా క్రింది షెడ్యూల్ దాఖల ఆస్తిని పొంది యున్నారు. 2014 వ సంవత్సరం నుండి సదరు గారా వెంకట పూర్ణ సరోజ, నర్రావుల అమరేశ్వరి, నర్రావుల సునీత అను వారలు ఉమ్మడిగా సర్వ సంపూర్ణ హక్కులతో వారి స్వాధీనము యందు వుండి అనుభవించుచున్నారు. అయితే పైన తెల్పిన ముగ్గురు వారి ఆర్థిక మరియు కుటుంబ అవసరముల కొరకు వారికి చెందిన ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్థిని నా క్లయింట్ కు అమ్మదలచగా, నా క్లయింటు వారి వద్ద నుండి కొనదలచగా, పై విషయము గూర్చి ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలు యున్నను ఈ రోజు నుండి పది రోజులలో స్వయంగా గానీ లాయరు గారి ద్వారా గాని, వారి ఆక్షేపణలు వ్రాత పూర్వకంగా తెలియజేయగలరు. ఎవరికైననాను ఎటువంటి అభ్యంతరాలు లేని యెడల నిర్వివాదమైన ఆస్థి అని భావించి నాక్లయింటు కొనుగోలు చేయుదురు.

షెడ్యూల్

ప్రకాశం జిల్లా రి.డి.ఇలాకా, ఒంగోలు స.రి.లో చేరిన ఒంగోలు మున్సిపల్ లిమిట్స్ లో చేరిన అన్నవరప్పాడు గ్రామం సర్వే నెం. 148/1 రు య.2-17 సెంట్లులోనిఆస్థికి హద్దులు:

తూర్పు : చాకిరి సుబ్బమ్మ వగైరాలు భూమి
దక్షిణం : గుద్దేటి అయ్యేలు వగైరాలు కొంతవరకు, బియ్యపు వెంకతరంగం వగైరాలు కొంతవరకు
పడమర : గుద్దేటి లింగయ్య, రామయ్య వగైరాల భూమి
ఉత్తరం : మనలో పెద్దికుప్పల భాస్కరరావు భూమి.

యీ హద్దులలోని య. 0-42 సెంట్లలో సమిష్టిన య. 0-10 సెంట్లు లేక 484 చ.గ.లు లేక 404.672 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ స్థలమును మేము మీకు యీ సెటిల్మెంట్ దస్తావేజు ద్వారా చెందజేసి యీ రోజే స్వాదీనము చేయడమైనది.

నోట్ : య .0 -42 సెంట్లు భూమికి ఉత్తర దక్షిణ దిశల పారున విభాగపు పత్రంలో గల అరుగురము కలసి తూర్పు పడమర గట్ల ప్రకారం రాకపోకల నిమిత్తం 30 అ.లు వెడల్పు గల ఉమ్మడి బాటను మనము ఏర్పాటు చేసుకోనడమైనది. మరియు పెద్దికుప్ప భాస్కరరావు గారి భాగమునకు రాబడిన 'ఇ' షెడ్యూల్ దాఖల భూమికి ఉత్తరం గల తూర్పు, పడమర దిశలకు సుమారు య. 0-07 సెంట్ల భూమిని కూడా మనం బాట క్రింద వదులు కొనగలవరము. సదరు బాటలో నుండి మనందరికి రాకపోల నిమిత్తం నడక హక్కులను ఏర్పాటు చేసుకోనగలవారము.

ఇట్లు
నగరికంటి శ్రీనివాసులు
అడ్వకేట్,
రాజా పానగల్ రోడ్డు,ఒంగోలు.
సెల్:093930 77780


సంతకాల సేకరణలో అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల సంతకాల సేకరణ

ప్రజాశక్తి- కొత్తపట్నం : అంగన్‌వాడీ వర్కర్లను మూడో తరగతి ఉద్యోగులుగా, హెల్పర్లను నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని గుజరాత్ కోర్టు ఇచ్చిన తీర్పు ఇచ్చినట్లు అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ తెలిపారు. గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పును మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరుతూ మండల పరిధిలోని ఈతముక్కల సెక్టర్ సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పును మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరుతూ సంతకాలు సేకరించి రాష్ట్రపతికి పోస్టు కార్డు ద్వారా పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి స్వామి రెడ్డి, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - రేపల్లె : మండల పరిధిలోని అరవపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి మహాశివరాత్రి వచ్చే 27న నిర్వహిస్తున్న సందర్భంగా శివరాత్రి ఏర్పాట్లపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు ఎం. శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. శివరాత్రి తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి తిరునాళ్ల విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూపు టెంపుల్స్ ఇఒ. దివి వెంకట అప్పలాచార్యులు గ్రామ సర్పంచి బాబు నాంచారయ్య, పంచాయతీ కార్యదర్శి బాషా, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి - చీరాల : ప్రకాశం జిల్లా పేరనిమెట్ల గ్రామానికి చెందిన హనీష్ అనే బాలుడు సంక్రాంతి పండుగ సమయంలో గాలిపటం ఎగరేస్తూ విద్యుత్ షాక్ గురై కుడి చేతిని పోగొట్టుకున్నాడు. ఈ ఘటన గురించి తెలుసుకున్న మేఘనా మెడికల్స్ పార్టనర్ మద్దాలహేమంత్ కుమార్ తన స్నేహితులతో ఈ ఘటన గురించి చర్చించారు. బాలుడి వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించేందుకు నడుము బిగించారు. తన స్నేహితులు కామాక్షి మెడికల్ డిస్ట్రిబ్యూటర్ రాఘవ, రఘురామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్, వంశీ రెడ్డి, రేవంత్, మేఘన మెడికల్ షాప్ సిబ్బందితో కలిసి చీరాల అనిత హాస్పిటల్ చికిత్స పొందుతున్న బాలుడు హనీష్‌ను సోమవారం పరామర్శించారు. అనంతరం బాలుడి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు.

మనోహర్‌బాబుకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్ : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు 108 వాహనం ద్వారా మెరుగైన సేవలు అందించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జంగ్రాజుపల్లి మనోహర్ బాబు ఉత్తమ టెక్నీషియన్‌గా ఎంపికయ్యాడు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ చేతుల మీదుగా మనోహర్‌బాబు ఉత్తమ అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీతను మార్టూరు, యద్దనపూడి, బల్లికురవ మండలాల 108 సిబ్బంది అభినందించారు.

తహశీల్దారుకు సన్మానం

ప్రజాశక్తి - రేపల్లె : రేపల్లె తహశీల్దారు ఎం. శ్రీనివాసరావు ఉత్తమ తహశీల్దారుగా ఎంపికయ్యాడు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా శ్రీనివాసరావు ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. అందులో భాగంగా గ్రూప్ టెంపుల్స్ ఇఒ దివి వెంకట అప్పలాచార్యులు తహశీల్దారు శాలువాతో పూలదండలతో సోమవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇఒ మేక సాంబశివరావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

చీరాలలోని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం పథకాన్ని సోమవారం ప్రారంభించారు. కళాశాల లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అధ్యక్షతన కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగరరావు, కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. తొలుత సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి సంఘ కాపరి పిల్లి దేవదాసు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి బైబిల్ వాక్యపఠనం చేశారు. అనంతరం ప్రేమ నర్సింగ్ హోం అధినేత డాక్టర్ ఐ. బాబూరావు మాట్లాడుతూ సెయింట్ మార్క్స్ జూనియర్ కళాశాలలో ఎక్కువ శాతం పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నట్లు తెలిపారు. వారికి చేయూతనందించడానికి గత కొన్ని సంవత్సరాలుగా తాము ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జయశీలరావు, పుష్పరాజు మాట్లాడుతూ శ్యామ్ సుధాకర్, సుదీప్తి దంపతులు తమ తల్లిదండ్రులైన పాల్ ప్రసాద్, విశ్రాంతమ్మల జ్ఞాపకార్థం గత పది సంవత్సరాల నుంచి ఆర్థిక సహాయాన్ని అందించడం వారి సేవ దాతత్వానికి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి చీరాల ఏరియా కో ఆర్డినేటర్ వి.భగవాన్ దాస్, సిఐటియు నాయకుడు ఎన్. బాబూరావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభిస్తున్న జయశీలరావు

ఈపురుపాలెం కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం

ప్రజాశక్తి - చీరాల

వివక్ష పూరితంగా పదేపదే వేధింపులకు గురిచేస్తున్న ఈపురుపాలెం పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకొని పేద గిరిజనులకు న్యాయం చేయాలని ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం కోరారు. ఈపురుపాలెంలో హైకోర్టు పరిధిలో ఉన్న కేసుకు సంబంధించి పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన నోటీసులను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ చీరాల రోడ్లు భవనాల కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏసు రత్నం మాట్లాడుతూ 1974లో ఇపురుపాలెం గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 206/2 సిలో రెండున్నర సెంట్లు స్థలం కొనుగోలు చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకూ తమ పూర్వీకులు, తాను పంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. తమ ఇంటి ఎదుట ఉన్న ఆర్ అండ్ బి స్థలం వినియోగించుకుంటున్నామని కొందరు చోట నాయకులు కుట్ర పన్ని వివక్ష చూపిస్తూ ప్రతిసారి పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై తమను పదేపదే వేధిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలో ఆక్రమణకు గురైన ఆర్అండ్‌బి రోడ్డు స్థలం, కట్టడాలు తొలగించకుండా ఎస్‌టిలమనే వివక్షతో తమను వేధిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఆర్ అండ్‌బి అధికారులు స్పందించి అనుమతులు లేకుండా రోడ్డుకు ఆనుకొని ఉన్న ఇళ్లను సైతం కూల్చాలని ప్రయత్నిస్తున్న పంచాయతీ కార్యదర్శి, పోత్సహిస్తున్న చోట నాయకులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.


వినతి పత్రం అందజేస్తున్న ఏసురత్నం


సేవా పురస్కారాలు అందుకున్న రోటరీ ప్రతినిధులు

సేవా పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి -పర్చూరు

ఉత్తమ సేవలు అందించిన సమాజ సేవకులకురోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ వారి ఆధ్వర్యంలో సోమవారం సేవపురస్కారాలు సోమవారం అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్, కార్యదర్శి కోమటి ఆంజనేయులు ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి పీడీజీ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, గౌరవ అతిథి లంకా రఘురామారెడ్డి ఆత్మీయ అతిథి ఏజీ తేళ్ల రమేష్ చంద్ర మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పంబి సదానందరెడ్డి, కొల్లా నరేంద్ర కుమార్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, కోట హరిప్రసాద్, కోడూరి సుబ్రహ్మణ్య చారి, పాటిబోలు ఉదయభాస్కర్, నాగబయరు శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రం, ఆకుల వెంకటేశ్వరరావు, కొల్లా సుబ్బారావు, మున్నంగి వెంకట సుబ్బయ్య, దొప్పలపూడి శేషుబాబు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఉపాధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-వేమూరు

ఉపాధి హామీ పనులు , గోకులం షెడ్ల నిర్మాణంపై ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి అధికారులతో సోమవారం సమీక్షించారు. ఉపాధి హామీ మొదటి విడతలో మంజూరు చేసిన నిధులతో చేపట్టిన రహదారుల నిర్మాణం, గోకులం షెడ్ల నిర్మాణాలను గురించి ఎమ్మెల్యేకి అడిగి తెలుసుకున్నారు. రెండవ విడత నిధులు మంజూరు కానున్నందున అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల కొరత భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రామా అసిస్టెంట్ డైరెక్టర్, మరియు డిఎల్‌డిఒ సువర్ణ , ఐదు మండలాల ఎపిఒలు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

'సెయింట్ ఆన్స్'లో వర్క్‌షాప్

ప్రజాశక్తి -వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు విఎస్‌ఎల్ఐ డిజైన్‌పై మూడు రోజుల వర్క్‌షాపును సోమవారం ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీపై అనుబంధం పెంచుకోవటం వల్ల ఆధునిక పరిశ్రమలలో ఉత్తమంగా రాణించవచ్చని తెలిపారు. విఎస్‌ఎల్ఐ డిజైన్ పై మూడు రోజుల వర్క్‌షాపును హైదరాబాద్‌కు చెందిన కల్కి టెక్నాలజీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఇసిఇ విభాగాధిపతి డి. రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ వర్క్ షాపులో పాల్గొనటం విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలిపారు. అని తెలిపారు. కల్కి టెక్నాలజీస్ ప్రతినిధి వివేక్ వారి బందం విఎస్‌ఎల్ఐ డిజైన్ ఫ్రంట్ ఎండ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివాడో సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ వర్క్‌షాపునకు సుకన్య, జె.కవిత కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు.


అవార్డు అందుకుంటున్న పూర్ణచంద్రరావు

ఉత్తమ సిసిగా పూర్ణచంద్రరావు

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె కమ్యూనిటీ కోఆర్డినేటర్ కొంఠి పూర్ణచంద్రరావు ఉత్తమ సిసిగా ఎంపికయ్యాడు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పోట్లూరి పద్మ చేతుల మీదుగా పూర్ణచంద్రరావు ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతపూర్ణచంద్రరావు ఏరియా కో ఆర్డినేటర్ రమాదేవి, ఎపిఎం గోపి, సిసిలు శ్రీనివాస్ రెడ్డి, నూరాన్నిసా తదితరులు అభినందించారు.


మేరీ డేటిల్లాను సన్మానిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి ముండ్లమూరు

ప్రకృతి వ్యవసాయ శాఖ విభాగంలో దర్శి డివిజన్ మాస్టర్ ట్రైనర్ మేరీ డేటిల్లా ఉత్తమ మాస్టర్ ట్రైనర్‌గా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పి దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. అందులో భాగంగా మేరీడేటిల్లాను ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జులు వేణుగోపాల్, మాలెంపాటి కోటయ్య, మురళీకృష్ణ, సుబ్బారావు, సుభాషిని, డి.మార్తయ్యపాల్గొన్నారు.

బాలికల విద్యాభివృద్ధికి కృషి

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సుదూరప్రాంతాల నుంచి చదువుకునేందుకు అద్దంకి పట్టణానికి వస్తున్న పేద విద్యార్థినులకు సోమవారం సైకిళ్ల పంపిణీ చేశారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ చదువులు కొనసాగించాలని మంత్రి కాంక్షించారు. అద్దంకి ప్రభుత్వ పాఠశాలలో 8,9 తరగతుల చదువుతున్న బాలికలకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. మంత్రి సొంత నిధులు, నెదర్లాండ్స్ రోటరీ క్లబ్, దాతల సహకారంతో విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు కూడా మిగిలిన వారితో సమానంగా చదువులో పోటీ పడాలని కోరారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రకాశం జిల్లాలో ఎక్కువ మంది పేదలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. అలాంటి వారు స్కూల్



సైకిళ్లు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

వచ్చేందుకు సరైన రవాణా సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రవాణా సదుపాయం లేక చదువులు ఆగకూడదని 40 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు సైకిళ్లను ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం 8,9 తరగతుల బాలికలకు మాత్రమే సైకిళ్లఅందజేస్తున్న మంత్రి రవికుమార్ తెలిపారు. 6,7 తరగతుల విద్యార్థినులకు కూడా సైకిళ్ల అవసరమన్నారు. వారికి కూడా 20 రోజుల్లో అందజేస్తామని హామీ ఇచ్చారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సుమారు 10 వేల సైకిళ్ల అవసరమని గుర్తించినట్లుగా ఆయన తెలిపారు. వాటిని ఏడాదిలో అందజేస్తామని ప్రకటించారు. రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ వారి సహాయం, దాతల సహకారంతో పాటు సొంత నిధులతో నియోజకవర్గ బాలికలందరికీ సైకిళ్లను సమకూర్చుతామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థినుల అందరికీ సైకిళ్ల అందజేయడానికి సుమారు రూ. ఐదు కోట్లకు పైగా వ్యయం అవుతుందన్నారు.అద్దంకి ప్రభుత్వ పాఠశాలలో మరో ఐదు తరగతి గదులు కావాలని పాఠశాల యాజమాన్యం మంత్రి గొట్టిపాటిని కోరారు. దీంతో స్పందించిన మంత్రి గొట్టిపాగటి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తరగతుల నిర్వహణకు మరో ఐదు గదులను త్వరలోనే అందుబాటు లోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ డైరెక్టర్ జాస్తి రంగారావు, రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ ప్రతినిధులు లియో జ్యాగ్ మేకర్, కీస్ వాన్డెన్ బెర్గ్, కోన్ వెస్సర్, అధికారులు, విద్యార్థులు,పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలక ఎంపికయ్యారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉమెన్స్ ఖోఖో జట్టు ఎంపికల్లో చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు కాటూరి వాసంతి,తమ్మ ఉమా హర్షిత ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటూరు లక్ష్మీనారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కాటూరి శ్రీనివాసరావు, ఎంఇఒ లాజర్, నవీన్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఉపాధ్యాయులు దాతలు

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం మండలం అక్కయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ సోమవారం అందజేశారు. ప్రధానోపా ధ్యాయుడు భవనం బద్రిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేశారు ఈ సందర్భంగా బద్రిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. విలువలతో కూడిన, సంస్కారంతో కూడిన విద్య నేర్చు కుంటే అందరూ ఉన్నత స్థితికి ఎదుగుతారని ఆయన తెలీఇపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, ఎం.జయరావు, జి. శ్రీనివాసరెడ్డి, బి. అనూరాధ, ఎల్.అంజమ్మ, బి.బాల సుబ్ర మణ్యం, ఎం.కమురున్నిసా బేగం విద్యార్థులు పాల్గొన్నారు.

రెట్టించిన ఉత్సాహంలో ప్రజా సేవ : ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్



పుట్టిన రోజు సందర్భంగా తనను కలిసి శుభాకాక్షంలు తెలిపిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు చూపిన అభిమానంతో రెట్టించిన ఉత్సాహంతో ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజాసేవే తన లక్ష్యమని పునరుద్ఘటించారు. తన జన్మదిన వేడుకల్లో పాల్గొని మెడికల్ క్యాంపులు కంటి వైద్య శిబిరం, వికలాంగులకు సేవా కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

హామీలు అమలు చేయాలని బైకు ర్యాలీ

ప్రజాశక్తి -ఇంకొల్లు



మాట్లాడుతున్న కందిమళ్ల రామకోటేశ్వరరావు

కేంద్రంలోని బిజెపి విధానాలను నిరసిస్తూ, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బైకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం నాయకులు కందిమళ్ల రాంకోటేశ ్వరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. 13 నెలలుగా రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నాలు , నిరసనలు చేపట్టినట్లు తెలిపారు. దీంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెనక్కి తగ్గి చీకటి చట్టాలను రద్దు చేస్తున్నామని చెప్పినట్లు తెలిపారు. మళ్లీ వాటిని తీసుకురావటానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. 70 సంవత్సరాల వద్దుడు దిల్వాలే గత 60 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. న్యాయ స్థానాలు సమస్య పరిష్కరించాలని చెబుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, గోవిందరాజులు ,రైతు సంఘం మండల నాయకులు నార్ని సింగయ్య ,మాదాల అంజయ్య, బొగ్గవరపు శంకర్ ,బాచిన కోటేశ్వరరావు ,చిలుకూరు శ్రీనివాసరావు, దర్శి సుబ్బారావు,కొల్లూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరెడ్డి

రాజ్యాంగ పీఠికను చదవాలి : జెవివి

ప్రజాశక్తి - చీరాల

రాజ్యాగం పీఠికను అందరూ చదవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గవినివారిపాలెంలో విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, ఊరురా జనవిజ్ఞానం సంయుక్త ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికపై సోమవారం చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఘంటసాల చైతన్య వేదిక కళాకారుడు గోన బోయినసుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లా డుతూ ప్రజల్లో దేశభక్తి , సామాజిక స్ఫూర్తి పెరగాలన్నారు. రాజ్యాంగ పీఠికలోని 10 అంశాలైన సర్వసత్తాక ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద గణతంత్ర భావాలను సోషలిజం శాస్త్రీయ ఆలోచన సామాజిక న్యాయం ఆదేశక సూత్రాలు ప్రాథమిక హక్కులు స్వతంత్ర సంవత్సర పరిరక్షణ విధులు బాధ్యతలు గురించి ప్రజలందరూ తప్పక తెలుసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ల నాగరాజు, పూజారి వెంకటేశ్వర్లు, ఎస్కె. సుభాని కెవి.నారాయణ బాల బాలికలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు ఆపాలి

సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-బాపట్ల



జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందిస్తున్న చిరుద్యోగులు

రాష్ట్రంలో చిరుద్యోగులపై రాజకీయ వేధిం పులు ఆపాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు సిఐటియు ఆధ్వర్యంలో చిరుద్యోగులు సోమ వారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. మజుందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు పెరిగాయన్నారు. అందులో భాగం గానే భట్టిప్రోలు మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తను తొలగించాలని రాజకీయ పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త ఎలాంటి తప్పులు చేయకపోయినా మెమోలు ,షోకాజు నోటీసు ద్వారా ఆమెను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఆమె వేధింపులు ఆపాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు నాయకులు కె.శరత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాల కోసం

ప్రజాస్వామ్యం ఖూనీ

సిఐటియు రాష్ట్ర నాయకుడు వై.సిద్ధయ్య

ప్రజాశక్తి - చీరాల



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకుడు వై.సిద్ధయ్య

పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాల కోసం భారత దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని సిఐటియు రాష్ట్ర నాయకుడు వై.సిద్ధయ్య తెలిపారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ప్రోగ్రెస్ స్టడీస్ ఆధ్వర్యంలో స్థానిక దాచూరు రాంరెడ్డి స్వర్ణోత్సవ భవన్‌లో పెట్టుబడి ప్రజాస్వామ్యం అనే అంశంపై సోమవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ ఎంతో సమైక్య స్ఫూర్తితో నడిచిన జాతీయోద్యమం, అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ద్వారా నిర్మితమైన రాజ్యాం గంలో ఆర్తిబింబిచేవిధగా ఉందన్నారు. ఆ తర్వాత కాలంలో రాజ్యాంగం ద్వారా నిర్మితమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఆ విలువలకు తిలోదకాలు ఇచ్చి పెట్టుబడిదారి వర్గ ప్రయోజనాలు కోసం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తుందన్నారు. అందులో భాగంగానే రాజ్యాంగం ద్వారా కార్మికులకు కల్పించిన హక్కులునేడు కాలరాయబడుతున్నాయనాడ్రు. పోరాడి సాదించుకొన్న కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి బిక్షాలు, ప్రోగ్రెసివ్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్. బాబూరావు, ఎం.వసంతరావు, పి. సురేష్, కె.రామారావు, మనోజ్, కె.శ్రీను, నాగమల్లేశ్వరరావు, రాజేష్, వెలుగొండ రెడ్డి, సూరిబాబు , రామిరెడ్డి, విజయ్, వెంకటేశ్వరమ్మ, వాణి, సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

కలెక్టరేట్ వద్ద వివోఏల నిరసన



నిరసన తెలుపుతున్న వివోఏలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వివోఏలకు కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీ వెలుగు యానిమేటర్ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ వివోఏలకు కాలపరిమితి సెర్క్యులర్ మెడ మీద కత్తివంటిదన్నారు. ఉపాధి కోల్పోయిన ప్రతి ఉద్యోగికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. విద్యార్హతలు, వయస్సు వంటి షరతులు విధించి తొలగించే ప్రక్రియను ఉపసంహరించుకోవాలన్నారు. కాలపరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, రూ.పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ ఆర్‌పిఎ జిల్లా అధ్యక్షులు జి.శేషయ్య మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో కాశీరత్నం, లక్ష్మీ, మాధవి, తెహరా తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



విద్యార్థులకు ప్రశంసిస్తున్న కళాపరిషత్ నిర్వాహకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

'అన్నం పెట్టే రైతు లేనిదే మనం లేము, అటువంటి రైతును కాపాడుకుందాం..' అంటూ.. 'సైన్యం లేనిదే దేశ రక్షణ లేదు' అని చాటిచెబుతూ ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. పివిఆర్ గ్రౌండ్స్‌లో ఎన్టిఆర్ కళా పరిషత్ పదో రోజు సోమవారం నాడు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందేశాన్ని అందించాయి. ఒంగోలు రవీంద్రభారతి పబ్లిక్ స్కూల్, శ్రీరామ్ ఒలింపియాడ్ హైస్కూల్ బందం నిర్వహించిన దేశభక్తి ని చాటి చెప్పే ప్రదర్శన, సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా, భిన్న మతాలు, విభిన్న ఆచారాలు, విభిన్న ప్రాంతాలు-భాషలు భిన్నత్వంలో ఏకత్వంను చాటి చెప్పాయి. విద్యాసంస్థల నిర్వాహకులు, విద్యార్థులను కళాపరిషత్ నిర్వాహకులు ఈదర హరిబాబు, బెజవాడ వెంకటరావు, అన్నంనేని ప్రసాదరావు శివప్రసాద్ అభినందించారు. తొలుత ముప్పాళ్ళకు చెందిన సిద్దయ్య బృందం ఆలపించిన నాదస్వరం వీనుల విందు చేసింది. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలుకు చెందిన తన్నీరు అంకమ్మారావు నేతృత్వంలో విజ్ఞానభారతి వారి కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. రాత్రి తెలంగాణ జడ్చర్లకు చెందిన తడికమళ్ళ రామచంద్రరావు దర్శక సారథ్యంలో ప్రదర్శించిన మైరావణ పద్య నాటకం వీక్షకులను అలరించింది. ఈ సందర్భంగా కళాకారులను నిర్వాహకులు సత్కరించారు.

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

- ఏపీని నెంబర్‌వన్ చేయడమే లక్ష్యం
- రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి స్వామి



పిసిపల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

విద్యాభివృద్ధిలో ఏపీని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలియజేశారు. విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.499.89 లక్షలతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణ పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సౌకర్యాలను విద్యాసంస్థలలో కల్పిస్తున్నామని, విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థులు మంత్రిని కోరగా మంజూరు చేసేందుకు కషి చేస్తానని తెలిపారు. మంత్రి స్వామి ప్రత్యేక చొరవతో వసతి గహాలలో, పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు వివిధ అభివద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం

కనిగిరి మండలం, కంచర్లవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ కన్వీనర్ పిచ్చాలా శ్రీనివాసరెడ్డి, నాయకులు ముచ్చుమారి చెంచు రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, బాలు ఓబుల్ రెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, డిఎల్‌డిఓ కె.శ్రీనివాసరెడ్డి, ఇంచార్జ్ డిఎల్‌పిఒ హనుమంతరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె ఉషారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

పీసీపల్లి: పలు అభివద్ధి పనులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఉపాధి హామీ నిధులు రూ.1.67 కోట్లతో అభివద్ధి చేసిన పనులు ప్రారంభించారు. మంత్రి స్వామి మాట్లాడుతూ గతంలో డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శాసనసభ్యులుగా ఉన్న కాలంలో నిమ్జ్ కోసం కషి చేసి.. ఏర్పాటు చేశారన్నారు. దానిలో పరిశ్రమలు పెట్టేందుకు ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. కేజిబివికి వెళ్లే సిమెంట్ రోడ్డును, విద్యాకేంద్రంలోని దాతల సహకారంతో అందించిన ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ శ్రీధర్‌రెడ్డి, ఏఈ తిరుపాలయ్య, స్థానిక తహశీల్దార్ సిహెచ్.ఉషా, ఎంపిడిఓ ప్రభాకర్‌శర్మ విద్యాశాఖ అధికారి ఆర్.శ్రీనివాసులు, కేజీబీవీ ప్రిన్సిపల్ బి.సుజాత, టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య, నేరేడుపల్లి గుదేవారిపాలెం సర్పంచులు పల్లా మల్లికార్జునరావు, కనపర్తి సామ్సన్ పాల్గొన్నారు.

గుర్రం జాషువా కాలనీ సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గుర్రం జాషువా కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం నాడు పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు పదవ డివిజన్ పరిధిలోని కాలనీలో రాత్రి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాలనీ నుంచి మురుగునీరు వెళ్లే అవుట్లెట్లను రియల్ ఎస్టేట్ వ్యాపారులు మూసివేసిన కారణంగా మురుగునీరు రోడ్డుపై చేరి దోమలు వ్యాప్తి చెందటంతో పాటు దుర్గంధం వస్తుందన్నారు. డ్రైనేజ్ కాలువ అడ్డంకులు తొలగించి పారిశుధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాలనీలో తలపెట్టిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. గత పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయలేదని, వారందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించకపోతే ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

కళల ద్వారా క్రమశిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కళలను నేర్చుకోవటం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ కె.స్వర్ణలత అన్నారు. సోమవారం నాడు ఆంధ్రకేసరి విద్యా కేంద్రంలో జరిగిన సంస్కార భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు కలసి పాడుదాం దేశభక్తి గీతాల బహుమతి ప్రదానోత్సవ సభలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సభకు ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎకెవికె కాలేజీ ఛైర్మన్ మండువ నాగేశ్వరరావు, సంస్కార భారతి జిల్లా కన్వీనర్ పత్తి రంగమన్నార్, కోటి సూపర్‌మాల్ అధినేత కోటి సూర్యనారాయణ పాల్గొన్నారు.

8న నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఖాళీగా ఉన్న 9, 11 వ తరగతి సీట్ల భర్తీకి ఫిబ్రవరి 8న ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పీఎం శ్రీనవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ వికే గీతా లక్ష్మి తెలిపారు. ఒంగోలులోని తమ విద్యాలయంలో 9వ తరగతికి 8 సీట్లు ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. 11వ తరగతి సీట్లు విషయం తర్వాత ప్రకటిస్తామని చెప్పారు.



బ్యాంక్ శాఖను ప్రారంభిస్తున్న ఏజీఎం

'పంజాబ్' బ్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలులో పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు తొలి శాఖను ప్రారంభించారు. సోమవారం నాడు ఒంగోలు నగరంలోని కోర్టు సెంటర్ ఎదురు కాంప్లెక్స్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆ బ్యాంక్ ఏజీఎం సాగర్ కుమార్ బెహరా రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ రాజేష్ సింగ్, బ్రాంచ్ మేనేజర్ టి రాజశేఖర్, ఆర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

2న 'బ్యాడ్మింటన్' ఛాంపియన్ షిప్ పోటీలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో ఫిబ్రవరి 2న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ వెటరన్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పీడీబీఏ సెక్రటరీ పి.విజయకష్ణ సోమవరం ఒక ప్రకటనలో తెలిపారు. మంగమూరు రోడ్‌లోని దిలార్డ్ కష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో పురుషుల, మహిళల విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు సెల్: 9398260109, 8328268419లను సంప్రదించాలన్నారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

- విద్య ప్రైవేటీకరణకు వేగంగా పావులు కదుపుతున్న పాలకులు
- బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్



ర్యాలీలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ప్రజాశక్తి-దర్శి

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా 46వ మహాసభల సందర్భంగా దర్శి పట్టణంలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంభమై.. కురిచేడు రోడ్డు మీదుగా గడియార సంభం వరకు చేరుకుంది. అనంతరం మళ్లీ జూనియర్ కాలేజీ వద్దకు ర్యాలీ చేరుకుంది. జూనియర్ కాలేజీలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రాష్ట్ర అధ్యక్షులు కెప్రసన్నకుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణ, ప్రైవేటీకరణ విధానాలే రాష్ట్రంలో కూడా అమలు జరుగుతున్నాయన్నారు. ఏటా 1.5 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలు విడిచి పెట్టేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికి రాష్ట్రంలో దాదాపు 50 శాతం విద్య ప్రైవేటీకరించబడిందన్నారు. ఇంక మిగిలిన దాన్ని కూడా ప్రైవేటీకరించడానికి ప్రభుత్వం వేగంగా పావులు కదుపుతోందన్నారు. ఇక మిగిలిన ప్రభుత్వ విద్యారంగానికి కూడా పాడె కట్టడానికి ప్రముఖ విద్యా వ్యాపారవేత్త నారాయణను మంత్రిగా పెట్టుకున్నారన్నారు. ఇంగ్లీషు మీడియం, పోటీ పరీక్షల పేరుతో విద్యను వ్యాపారమయం చేశారన్నారు. ఉన్నత విద్య పేదలకు దూరమైందన్నారు. సంక్షోభంలో సంక్షేమహాస్టళ్ళు ఉన్నాయన్నారు. పొమ్మనలేక పొగ పెట్టినట్లు హాస్టళ్లను సమస్యల సుడిగుండంలో నెట్టారన్నారు. పెరిగిన ధరలకు, నిర్ణయించిన మెస్ ఛార్జీలకు పొంతన లేదన్నారు. వాటిని కూడా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారని చెప్పారు. అద్దె భవనాల్లో, చాలీచాలని ఇరుకు గదుల్లో విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నారని పేర్కొన్నారు. ఒక వార్డెన్ మూడు హాస్టళ్ల బాధ్యత చూస్తున్నారని, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు.

మధ్యాహ్నం నుండి ప్రతినిధుల సభను యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. సభనుద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీ నిర్మాణం ప్రారంభమే కాలేదని, మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణం అర్ధాంతరంగా మధ్యలోనే ఆపేశారని పేర్కొన్నారు. ఈ సమస్యలపై రాబోవు రోజుల్లో పోరాటాలు చేయడానికి ఈ మహాసభ కేంద్రం అవ్వాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ రంగం బలహీనపడుతోందన్నారు. చదువులు కొనుక్కునే స్థితిలో జిల్లా ప్రజానీకం లేదన్నారు. సభకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.విజయ్ అధ్యక్షత వహించారు. ఈ సంవత్సరంలో జరిగిన కార్యక్రమాల నివేదికను జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ చర్చకు పెట్టారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సోమయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.వి పిచ్చయ్య తమ సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజు, సాయి, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు వ్యాధులు సోకకుండా టీకాలు వేయించాలి



మాట్లాడుతున్న గుంటూరు జిల్లా ఎఎస్పీ ఎ హనుమంతు

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

ప్రజాశక్తి-దర్శి

విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ అమిటి హనుమంతు అన్నారు. స్థానిక సంస్కృతి విద్యాలయంలో గౌతమి విద్యాసంస్థలు ఏర్పాటు చేసి 25ఏళ్ల సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. గౌతమి విద్యాసంస్థల అధినేత కనుమర్ల గుండారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య పట్ల అంకితభావంతో శ్రద్ధగా చదివి బాగా రాణించాలన్నారు. విద్యతో పాటు సమాజంలో మంచి సేవకులుగా నెదగాలని అన్నారు. స్వార్థంతో కాకుండా కష్టపడి, ఇష్టంగా చదివి విద్యార్థులు విద్యాసంస్థలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అడిషనల్ ఎస్పీ అమిటి హనుమంతుని అధినేత గుండారెడ్డి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. పలువురికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్రబాబు, సంస్కృతి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు అక్కిశెట్టి పాల్గొన్నారు.



ఎస్‌టిఒను సన్మానిస్తున్న యుటిఎఫ్ నాయకులు

సబ్ ట్రెజరీ ఆఫీసర్‌కు యుటిఎఫ్ సన్మానం

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ ద్వారా ఉత్తమ సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా అవార్డు పొందిన ఎస్‌టిఒ వరకుమార్‌ను గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల యుటిఎఫ్ నాయకులు సోమవారం గిద్దలూరు సబ్ ట్రెజరీ ఆఫీస్ నందు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం సత్యనారాయణరెడ్డి, గిద్దలూరు మండల అధ్యక్షులు ఎం పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి ఈ వెంకటేశ్వర్లు, రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి పి రంగారెడ్డి, సుబ్బారాయుడు, సిహెచ్ ఆవులరాజు, సీనియర్ నాయకులు పీవి శివారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆదాయం రూ.1,18,580

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.1,18,580 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. టికెట్ల అమ్మకం ద్వారా రూ.41,430, లడ్డు ప్రసాదం ద్వారా రూ.22,760, అన్నదానంనకు విరాళాలు రూ.54,480 వచ్చినట్లు తెలిపారు.

అన్నదానం

ప్రజాశక్తి-సిఎస్.పురం

శివ మాల ధరించిన శివ స్వాములకు సిఎస్.పురం గ్రామానికి చెందిన తోట చిన్న మహాలక్ష్మి బిక్ష ఏర్పాటు చేశారు. స్థానిక శివాలయంలో శివమాల ధరించిన భక్తులకు ఉచితంగా బిక్ష ఏర్పాటు చేయడంపై శివ స్వాములు అభినందించారు.



గొర్రెలకు వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ ఎస్‌కె మునీర్

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని పెదరాజుపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలోని డిజిపేట పశు వైద్యశాల పశువైద్య అధికారి డాక్టర్ ఎస్‌కె మునీర్ సోమవారం పశువైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సన్నజీవాల రైతులు ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురి కాకుండా ముందుగానే టీకాలు చేయించుకొని వ్యాదులను నివారించుకోవాలని తెలిపారు. అందుకు కావాల్సిన టీకాలు పశు వైద్యశాలలో అందుబాటులో వున్నాయని తెలిపారు. టీకాలు వేయటానికి పశు వైద్య సహాయకులు అందుబాటులో వుంటారన్నారు. 400 గేదె, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ, 6 గేదెలకు కృత్రిమ గర్భధారణ, 10 గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించారు. ఎన్‌డిఎ కూటమి నాయకుడు రామకృష్ణంరాజు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని అందరూ సన్నజీవాల రైతులు సద్వినియోగ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెదరాజుపాలెం సర్పంచ్ పందిళ్ళ నాగమణి, ధనెంకుల మాలకొండయ్య, నాగరాజు, దర్శి ఆదినారాయణ, పశు వైద్య సహాయకులు వెంకటేశ్వర్లు, శివనారాయణ, నూర్జహాన్, వినీత్‌బాబు, నవీన్, హనుమంత్ పాల్గొన్నారు.

కొనకనమిట్ల : మండలంలోని రేగుమానిపల్లి, ఎదురాళ్లపాడు గ్రామాలలో సోమవారం గొట్లగట్టు, కొనకనమిట్ల పశు వైద్యాధికారులు వి రాజ్యలక్ష్మి, అమూల్యల ఆధ్వర్యంలో పశువైద్య ఆరోగ్యశిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఈ నెల 20నుండి 31వరకు పశు వైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువులు, గొర్రెలు, మేకలు, దూడలకు వైద్య పరీక్ష నిర్వహించి వ్యాక్సిన్‌తో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సీజన్లో వచ్చే వ్యాధులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పశు పోషకులు, కాపరులకు వివరించారు. దూడలకు నట్టల నివారణ మందు త్రాపించారు. కోళ్లకు కొక్కెర తెగుళ్ల రాకుండా, గొర్రెలకు బొబ్బ నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో నాయకులు గంట రమణారెడ్డి, అంజిరెడ్డి, సింగారెడ్డి, జయరామిరెడ్డి, కోడె గురవయ్య, గాయం నాగార్జునరెడ్డి, లైవ్‌స్టాక్ అసిస్టెంట్లు పూర్ణచంద్ర, వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ సహాయకులు గౌరి శ్రీరెడ్డి, మెగావత్ శివాజీనాయక్, ఓఎస్ నాగార్జున్‌రెడ్డి, ఏహెచ్‌ఏ నాగేంద్రమ్మ, నాగరాజు, శ్రీజ, వెంకటేశ్వర్లు, మహబూబ్‌బాషా, కోటేశ్వరరావు, బరిగె శ్రీనివాసులు, కాసు వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



దూడలకు మందులు తాపిస్తున్న డాక్టర్ అమూల్య

ఉత్తమ అధికారులకు ఘన సత్కారం



సంధ్యారాణిని సన్మానిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-దర్శి

రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మండలంలోని అధికారులకు ఉత్తమ అవార్డులు అందజేసిన సందర్భంగా ఉత్తమ అవార్డులు పొందిన అధికారులను ప్రజా సంఘాల నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ పి సంధ్యారాణి, తహశీల్దారు ఎం శ్రావణ్‌కుమార్‌లను ఎకెఎన్ చారిటబుల్ మెమోరియల్ ట్రస్ట్ అధినేత అట్లూరి రామారావు, బికెఎంయు రాష్ట్ర నాయకులు జూపల్లి కోటేశ్వరరావు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త వరప్రసాద్, హరిత, భగత్, రాజు, ఆదిలక్ష్మి, పద్మ, ఎంఇఎఫ్ రాష్ట్ర కమిటీ నాయకుడు ఆల్ఫ్రేడ్, వికలాంగుల హక్కుల సంఘం నాయకుడు పూసల ఓబయ్య, కుమ్మిత వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కురిచేడు : ఎస్‌ఐ ఎం శివ విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు, ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూ ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించి ప్రజలకు ఎంతో దగ్గరయ్యారు. ఆయన సేవలకు గుర్తింపుగా రిపబ్లిక్ డే సందర్భంగా ఎస్‌పి దామోదర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆయనకు అవార్డు రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న కె ఆరోనుబాబును ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఆయనకు కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యేయతర సిబ్బంది, విద్యార్థులు ఘనమగా సత్కరించారు.



అవార్డు అందుకుంటున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆరోనుబాబు, ఎస్ఐ ఎం శివ



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రతిభ చాటిన విద్యార్థులకు ఉచిత విద్య

ప్రజాశక్తి - కనిగిరి

పట్టణంలోని విజేత ఐఐటీ అండ్ నీట్ అకాడమీ 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మెగా టాలెంట్ టెస్టులో విజేతలకు నగదు బహుమతి ప్రధానం సోమవారం కళాశాలలో అందజేశారు. మొదటి బహుమతి రూ.7వేలను జి ఏడుకొండలు, రెండవ బహుమతి ఎస్‌వి వేకానంద రూ.5వేలను, మూడవ బహుమతి వి ప్రణవి రూ.3వేలను టీ గోవర్ధన్‌రెడ్డి, కార్తీక్ 4వ బహుమతి రూ.2వేలను, ఐదవ బహుమతి ఎం ఆనంద్ రూ.1500, ఎం శ్రావ్య రూ.వెయ్యి, ఎ నందిని, ఎ అశ్వని, ఎ యస్వంత్, ఎం మౌనిక, ఎన్ తేజ, జి ప్రతిభ, కె మహేశ్వరీ, ఎం మని, కె కళావతికి కన్సలేషన్ బహుమతులు అందజేశారు. మొదటి 5 మందికి ఇంటర్మీడియట్ నందు ఉచితంగా విద్య అందిస్తామని కళాశాల యజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను అభినందిచారు. కార్యక్రమంలో కరెస్పాండంట్ పసుపులేటి అరుణధర్, ప్రిన్సిపాల్ వేముల శ్రీరాములు, డైరెక్టర్ కాకర్ల మాధవరావు, మస్తాన్ వలి, అధ్యాపకులు వెంకటరెడ్డి, నారాయణ, రంగనాయకులు, మాలకొండయ్య, నారాయణరెడ్డి, వినయ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి తీగ చోరీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలో వరుసగా జరుగుతున్న ట్రాన్స్‌ఫార్మర్‌ల చోరీలతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. నెల రోజుల్లో ఏడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరికి గురయ్యాయి. దీంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకున్న రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన గోలమారి కొండారెడ్డి, రమణారెడ్డికి చెందిన రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ఆదివారం రాత్రి చోరీకి గురికావడంతో ఇరువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి అందులోని రాగి తీగ, ఆయిల్‌ను దొంగలు తీసుకువెళ్లారని రైతులు చెబుతున్నారు. యధావిధిగా రైతులు సాగు చేసిన పంటలకు నీరు పెట్టేందుకు పొలాలకు వెళ్లి చూడగా దిమ్మెల మీద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను కింద పడవేసి పగలగొట్టి అందులో విలువైన రాగితీగ, ఆయిల్, ఇతర సామాన్లను తీసుకొని మిగతా వాటిని అక్కడే చల్లాచేదురుగా పడవేసి వెళ్లారని రైతులు 'ప్రజాశక్తి'తో వాపోయారు. అతివృష్టి, అనావృష్టితో ఇబ్బందులు పడుతున్నామని, సాగుచేసిన పంటలను రక్షించుకునేందుకు అప్పులు చేసి బోర్లు వేసుకొని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకొని పంటలకు నీరు పెట్టుకుంటున్న తరుణంలో దారుణం జరిగిందన్నారు. దొంగలు అపహరించుకపోవడం వల్ల మరింత అప్పుల్లో కూరుకుపోతామని రైతులు అంటున్నారు. విషయాన్ని తెలుసుకున్న విద్యుత్‌శాఖ అధికారులు పొలాలకు వచ్చి దొంగలు పగలగొట్టిన ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పారని తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ టి రాజ్‌కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.



చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్‌లను చూపిస్తున్న రైతు కొండారెడ్డి



గురు ప్రసాద్‌ను సత్కరిస్తున్న సిబ్బంది

ఇంజినీరింగ్ అసిస్టెంట్‌కు సత్కారం

ప్రజాశక్తి - కొమరోలు

కొమరోలు పంచాయతీ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గురు ప్రసాద్‌కు గణతంత్ర దినోత్సవం వేడుకల్లో అవార్డు వచ్చిన సందర్భంగా పంచాయతీ నందు డిడిఓ డి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సచివాలయ సెక్రెటరీ జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు శాలువ పూల మాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

రైతులను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం

- ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించకపోతే ఆందోళనకు సిద్ధం
- మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

ప్రజాశక్తి- బాపట్ల

వ్యవసాయం పై ఆధారపడిన రైతులను కూటమి ప్రభుత్వం నట్టేట ముంచిందని బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు అనేక కష్టనష్టాలకు ఓర్చి పండించిన పంటలను అమ్ముకోవడానికి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మద్దతు ధర కల్పించి, పొలాలలో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ధాన్యానికి బస్తాకు రూ 1,700 మద్దతు ధర ఉంటే ఇప్పుడు రూ. 1400 కూడా కొనుగోలు చేసే దిక్కే లేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆర్‌బికెల ద్వారా ఈ- క్రాప్ బుకింగ్ చేపట్టి విత్తనం నాటిన సమయం నుంచి పంట కొనుగోలు వరకూ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. గతేడాది ఈపాటికే ధాన్యం బస్తా రూ. 1900 నుంచి రూ2000 వరకూ అమ్ముడు పోయినట్లు తెలిపారు. ఈ ఏడాది రూ1,410, రూ 1,420 కొనుగోలు చేసే వారే లేరన్నారు. రైతులను దళారులు, రైస్ మిల్లర్లు కొల్లగొట్టేందుకు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతలు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలన్నారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, ఏడుకొండల రెడ్డి, పాలపర్తి గోపికష్ణ, సీతారామిరెడ్డి, డేవిడ్, కష్ణమూర్తి, చెంచయ్య, విజయ్ కుమార్, ప్రసాద్, వడ్డిముక్కల డేవిడ్, హుస్సేన్, మల్లారపు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మండల పరిధిలోని గుల్లపల్లిలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 130 పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పాల సాంబశివరావు, కాటూరి నాగేశ్వరరావు, డాక్టర్ జ్యోత్న్న, పంచాయతీ కార్యదర్శి మురళీకష్ణ, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం చేస్తున్న డిఇఒ

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-అద్దంకి

మండల పరిధిలోని తిమ్మాయిపాలెం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల హైస్కూల్‌ను డిఇఒ పురుషోత్తం చీరాల డిప్యూటీ డిఇఒ ఎ..శ్రీనివాసరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల యొక్క హాజర పట్టికలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల హాజరు 90శాతం ఉండేటట్లు చూడాలన్నారు. లాంగ్ ఆబ్సెంట్ విద్యార్థులు గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. కారణాలను నమోదు చేయాలన్నారు. తల్లిదండ్రులన ఒప్పించి వారి పిల్లలను పాఠశాలకు పంపించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఎంఇఒలు గంగాధర్, సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

కుంటను కాపాడాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి -బాపట్ల

రజక వృత్తిదారుల కుంటను ఆక్రమణదారుల నుంచి కాపాడాలని కోరుతూ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పి. కొండయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ప్రజా ఫిర్యాదుల వేదికలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పి. కొండయ్య మాట్లాడుతూ మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామంలో రజకులకు చాకిరి మాన్యం కింద రజకవత్తి చేసుకోవడానికి ఎ 6.74 సెంట్ల కుంటను వందేళ్లకు పూర్వమే కేటాయించినట్లు తెలిపారు. అయితే గ్రామంలో పెత్తందారులు ఇది ప్రభుత్వ గుంట రజకులకు సంబంధం లేదని చెబుతున్నట్లు తెలిపారు. రజకులను కుంట వద్దకు రాకుండా అడ్డుకుంటున్నట్లు తెలిపారు. కుంటను కాపాడాలని గతంలో 2019లో అధికారులపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో అప్పటి తహశీల్దారు, విఆర్ఒ, ఆర్ విచారణ చేసి కుంట రజకులకు చెందిందని దాన్ని పిఒపిలో చేర్చాలని ఆర్‌డిఒకు నివేదిక అందజేసినట్లు కొండయ్య తెలిపారు. కొందరు గ్రామస్తులు అప్పటి నుంచి అది ప్రభుత్వ కుంట అని పైరవీలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో రజక వృత్తిదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారులు రికార్డులను పరిశీలించి రజకులకు కుంటను వారికే అప్పజెప్పాలని ఆయన కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ద్రోణాదుల వెంకట్రావు, రామాంజనేయులు, సాంబయ్య, శ్రీను, పోతురాజు, సింగయ్య తదితరులు ఉన్నారు.



తహశీల్దారును సన్మానిస్తున్న ఐక్య వేదిక నాయకులు

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి తహశీల్దారు చరణ్ ఉత్తమ తహశీల్దారుగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. అందులో భాగంగా ఎపి ఎస్‌సి, ఎస్‌టి, బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక కమిటీ సభ్యులు తహశీల్దారు చరణ్‌నుసన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు, ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ఏపీ పిటిడి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా కాంతారావు, ఐక్యవేదిక జాయింట్ సెక్రెటరీ, బిఎస్‌పి అద్దంకి నియోజకవర్గం కన్వీనర్ మందా జోసెఫ్, ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, ఐక్యవేదిక సభ్యులు, మదర్సా ప్రిన్సిపల్ సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.


1నుంచి హెల్మెట్ తప్పనిసరి : డిఎస్‌పి

ప్రజాశక్తి- బాపట్ల

ద్విచక్ర వాహన చోదకులు వచ్చేనెల 1 నుంచి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల డిఎస్‌పి జి. రామాంజనేయులు తెలిపారు. హెల్మెట్ వినియోగంపై సోమవారం మీడియాతో మాట్లాడారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారితో పాటు వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ నిబంధనలు సాధారణ ప్రజలకే కాకుండా పోలీసులకు కూడా వర్తిస్తాయన్నారు. పోలీసు సిబ్బంది హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేస్తే తప్పనిసరిగా జరిమానా రూపంలో చలానా చెల్లించాల్సి వస్తుందన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై మోటార్ వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ రాంబాబు, రూరల్ సిఐ,ఎస్ఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్‌పి రామాంజనేయులు



తహశీల్దారును సన్మానిస్తున్న రెవెన్యూ అధికారులు

తహశీల్దారు రవిబాబుకు సన్మానం

ప్రజాశక్తి- సంతమాగులూరు : సంతమాగులూరు తహశీల్దారు కె. రవిబాబు ఉత్తమ తహశీల్దారుగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నాడు. అందులో భాగంగా అవార్డు గ్రహీత రవిబాబును విఆర్‌ఒలు, విఆర్ఎలు, సర్వేయర్లు, డీటీ రాఘవరావు ,రీ సర్వే డీటీ భాస్కర్ రెడ్డి, ఆర్ఐ రామారావు సన్మానించారు.

‘యుపిఎస్’తో ఉద్యోగులకు భద్రత లేదు

ప్రజాశక్తి-భట్టిప్రోలు



మురళీమోహన్

కేంద్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి తెస్తున్న యూనిఫైడ్ పెన్షన్ పథకం విధానం (యుపిఎస్) వల్ల ఉద్యోగులకు భద్రత లేదని ఎపి కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులు తమ నచ్చిన పథకాల్లో పొదుపు చేసుకునే స్వేచ్ఛ లేకపోవడం, ఉద్యోగ విరమణ సమయంలో దాచుకున్న మొత్తాల చెల్లింపులపై స్పష్టత లేకపోవడం ప్రధాన లోపమని ఆయన పేర్కొ న్నారు.కుటుంబ పింఛను, సాధారణ పింఛనును పిఆర్‌సి వర్తింపజేస్తామని తెలిపారని, దీంతో మూలంగాజీవిత కాలంలో పింఛనులో మార్పు ఉండదన్నారు . ఫలితంగా జీవన భద్రతకు ఆటంకం కలుగుతుందనాు్ర. పాత పెన్షన్ విధానంలో ఉద్యోగులు దాచుకున్న 100 శాతం తిరిగి ఇస్తారని,యుపిస్ పథకంలో మొత్తం సొమ్మును ప్రభుత్వమే తీసుకోవడం దారుణమన్నారు.ఒపిఎస్, సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్‌కు ప్రత్యామ్నాయంగా కాంట్రిబ్యూషన్ లేని సేఫ్ పెన్షన్ స్కీంను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - నిజాంపట్నం

నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని హార్బర్‌లో ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగిన ఘటనలో మూడు పూరిళ్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో ఆ ఇళ్లలోని సామాగ్రి, బంగారం, నగదు కూడా కాలిపోవడంతో బాధితులు ఒంటిపై దుస్తులతో మిగిలారు. ఈ విషయం గురించి తెలుసుకున్న జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య సోమవారం ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు శివప్రసాద్, దష్టికి తీసుకు వెళ్లి ప్రభుత్వం నుంచి ద్వారా పరిహారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కుటుంబాలకు తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాయుడు గోపి, పీత సాయిబాబు, లంకె మీరయ్య, ఖాదర్ బాబు, కేసన్న మోహనరావు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న జడ్‌పిటిసి సుబ్బయ్య

దాతలకు సన్మానం

ప్రజాశక్తి-పర్చూరు : మండల పరిధిలోని నాగులపాలెం బధిరుల పాఠశాలకు గత రెండు సంవత్సరాలుగా తోడ్పాటునందిస్తున్న దాతలకు, ప్రవాస ఆంధ్రుడు డాక్టర్ నాగుబడి సుబ్బారావును సోమవారం సన్మానించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా యూనిఫాం అందజేస్తున్న దాత నలతోటి సుధాకర్‌ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాలకు తోడ్పాటునందించిన దాతలు బోడావుల కష్ణారావు, కాకాణి శ్రీనివాసరావు, తోటకూర విజయ నిర్మలను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామకష్ణ, అకడమిక్ అడ్వైజర్ కోమటి ఆంజనేయులు పాల్గొన్నారు.

అర్జీదారుల పట్ల

సహృదయ భావనతో వ్యవహరించాలి

- చట్టపరిధిలో సమస్యలు పరిష్కరించాలి
- ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అర్జీదారుల పట్ల సహదయ భావనతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. గత నెల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న బాపట్ల జిల్లా ఈపురు పాలెం గ్రామానికి చెందిన మురళి ప్రసాద్ అను వ్యక్తి నడవలేని స్థితిలో ఉండి వీల్ చైర్‌పై తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి రాగా, అతని పరిస్థితిని పోలీస్ అధికారుల ద్వారా తెలుసుకున్న ఎస్పీ మానవతా దక్పథంతో వ్యవహరించి.. కింద ఉన్న అర్జీదారుడి వద్దకు స్వయంగా వెళ్లి యోగ క్షేమాలు, శస్త్రచికిత్స గురించిన వివరాలు అడిగి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అతని సమస్యను కూలంకషంగా విని ఇచ్చిన అర్జీని పరిశీలించారు. చట్ట పరిధిలో సమస్య పరిష్కారానికి కషి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇతర శాఖ అధికారులతో సమన్వయంతో వ్యవహరిస్తూ



వీల్‌చైర్‌లో ఉన్న బాధితుడి వద్దకు వచ్చి.. సమస్యను తెలుసుకుంటున్న ఎస్పీ తుషార్‌డూడి

సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ స్పందించిన తీరుపట్ల అర్జీ దారులు హర్షం వ్యక్తం చేశారు. అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరిధిలో సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు. 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారానికి మొత్తం 51 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్.ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతం

పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతం పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతంలో కలెక్టర్ సోమవారం విస్తతంగా పర్యటించారు. మధ్యాహ్నం 3 నుంచి 4:40 గంటల వరకు ఆ ప్రాంతమంతా పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో ప్రతి శనివారం స్వచ్ఛత దివాస్ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలన్నారు. చెత్తాచెదారం ఉండరాదని, కార్యాలయాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలువురు అధికారులను ఆయన ఆదేశించారు. హెచ్ఆర్డిఏ భవనం, ఉద్యానవన విశ్వవిద్యాలయం శిక్షణ కేంద్రం, విస్తరణ శిక్షణా కేంద్రం, ఈటిసి కార్యాలయ భవనాలు, సిబ్బంది విశ్రాంతి గదులు, వసతి గృహాలు, వంటశాల, భోజనశాల, ఖజానా శాఖ, రిజిస్ట్రేషన్ శాఖల కార్యాలయాల భవనాలను ఆయన పరిశీలించారు. ఆడిట్ శాఖ, బాపట్ల పట్టణాభివద్ధి సంస్థ కార్యాలయం, ఇంటెలిజెన్స్ కార్యాలయం, డ్వామా, నైపుణ్యాభివద్ధి సంస్థ, డి ఆర్ డి ఏ, పంచాయతీ శాఖ, అగ్నిమాపక, గహ నిర్మాణ, మత్స్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. అనంతరం ఈటీసీకి చెందిన ఆరు క్వార్టర్స్ భవనాలు, నిరుపయోగంగా ఉన్న భవనాలు వినియోగంలోకి తెచ్చేలా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు. 730 సర్వే నెంబర్లో భూమి వివరాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆర్డీవోను ఆదేశించారు. కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతమైన 57.13 ఎకరాల భూమిని సర్వే చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని సర్వే ల్యాండ్స్ ఏడిని ఆదేశించారు. గోడ లేని ప్రాంతంలో శాశ్వతంగా ఫెన్సింగ్, లేదా ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. అంచనాలు వేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆయన చెప్పారు. పరిశుభ్రతలో నిర్లిప్తంగా ఉండరాదని ఆయన సూచించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధశాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

పోలీస్ కస్టడీకి తులసీబాబు

ఒంగోలుకు తరలించిన పోలీసులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ఉప సభాపతి రఘురామ కృష్ణం రాజు కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితునిగా ఉన్న కామేపల్లి తులసీబాబును సోమవారం పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య తులసి బాబును పోలీసులు ఒంగోలు తరలించారు. టార్చర్ కేసులో ఆర్ఆర్ఆర్ గుండెలపై కూర్చొన్న వ్యక్తిని ఉప సభావతి రఘురామ కృష్ణంరాజు గుర్తించిన సంగతి తెలిసిందే. తులసిబాబు మూడు రోజుల కస్టడీకి కోర్టు పోలీసులను అనుమతించింది. దీంతో తులసి బాబును గుంటూరు నుంచి ఒంగోలుకు పోలీసులు తరలించారు. తొలుత ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు అక్కడ నుంచి ఎస్పి కార్యాలయానికి తీసుకొచ్చారు. ఎస్పి ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో తులసిబాబును 3 రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. తులసిబాబును ఉప సభాపతి గుర్తించిన నేపథ్యంలో విచారణ మరింత వేగవంతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పోలీసు అధికారులకు అభినందన

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

సార్వత్రిక ఎన్నికల్లో పటిష్ట బందోబస్తు స్కీమ్ ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా, నిర్వహించిన 15 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని సోమవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ దామోదర్ ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఐటి కోర్ సీఐ వి. సూర్యనారాయణ, ముండ్లమూరు ఎస్సై నాగరాజు, మహిళా పియస్ ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సిఐ సూర్యనారాయణను అభినందిస్తున్న ఎస్పీ దామోదర్

స్విమ్మింగ్‌లో జాతీయస్థాయిలో ప్రతిభ

4 మెడల్స్ సాధించిన కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ సిబ్బంది క్రీడలలో కూడా సత్తాచాటాలని, క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించి స్విమ్మింగ్ లో సాధించిన మెడల్స్‌ను, ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా లోని చుండూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిట్టు నాగ బ్రహ్మారెడ్డి 2025 జనవరి నెలలో గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందర్ లో జాతీయ స్థాయిలో జరిగిన "ఆల్ ఇండియా సీ స్విమ్మింగ్ కాంపిటీషన్" లో 2 కిలోమీటర్ల దూరాన్ని 40 నిమిషాలలో, 5 కిలోమీటర్ల దూరాన్ని 2 గంటల 2 నిమిషాలలో ఈదుకుంటూ వెళ్లి సత్తా చాటాడు. గత సంవత్సరం నవంబర్ నెలలో స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి లో జరిగిన "4వ నేషనల్ ఓపెన్ వాటర్ ఛాంపియన్షిప్" పోటీలలో 5 కిలోమీటర్ల దూరాన్ని 1 గంట 34 నిమిషాలలో ఈది సిల్వర్ మెడల్ పొందాడు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో మహారాష్ట్ర స్టేట్ అమెచ్యూర్ అక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాల్వాన్ లోని చివల్ బీచ్ లో జరిగిన "10 కిలోమీటర్ల ఓపెన్ సి స్విమ్మింగ్ రేస్" ను 2 గంటల 7 నిమిషాలలో పూర్తి చేసి జాతీయ స్థాయిలో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని విస్తరించాడు. స్విమ్మింగ్ లో మొత్తం 4 మెడల్స్ సాధించాడు.



నాగబ్రహ్మారెడ్డిని అభినందిస్తున్న ఎస్పీ

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే అర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు.తమ సమస్యలు పరిష్కరించండంటూ బాధితులు అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్ కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. పీజీఆర్ఎస్ లో 121 అర్జీలు నమోదు అయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధికారులు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సు, సర్వే గ్రామ సభలలో వచ్చిన అర్జీలలో 3,400 అర్జీలు ఆడిటింగ్ కు ఉన్నాయన్నారు. వాటిని పరిశీలించి 100 శాతం పరిష్కరించాలని అన్నారు. నిజాంపట్నం, మార్టూరు, కారంచేడు, జె పంగులూరు, భట్టిప్రోలు, చీరాల మండలాలలో అర్జీలు సక్రమంగా ఆడిటింగ్ జరగడంలేదన్నారు.వాటిని పరిష్కరించకపోవడం పై ఆయన ఆరా తీశారు. పెండింగ్ అర్జీలపై పూర్తిస్థాయిలో ఆడిట్ చేయాలని, గడువులోగా పరిష్కరించాలని వీక్షణ సమావేశం ద్వారా మండల అధికారులను ఆదేశించారు. బాపట్ల, రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో అర్జీల పరిష్కారం పై ఒక టీం ని ఏర్పాటు చేసుకోవాలని ఆర్డీవో లను ఆదేశించారు. ఆయా శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీలను వెనువెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, హైటీ కార్యక్రమానికి హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతీయ పండుగ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించడం క్షమార్హం కాదన్నారు. అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు కానీ అందులో ఆయా శాఖల అధికారులు లేకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. గణతంత్ర దినోత్సవానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలకు హాజరైన అధికారులను ఆయన అభినందించారు.



ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ వెంకటమురళి

నేడు జిల్లా అభివద్ధి సమీక్ష సమావేశం

జిల్లా అభివద్ధి సమీక్ష సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులందరూ ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలని తెలిపారు. ఆయా శాఖల జిల్లా అధికారులు నివేదికను, పిపిటి రూపంలో అందజేయాలన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రికి వివరించేటప్పుడు నివేదిక కు, పి పి టి కు తేడా లేకుండా అధికారులను జాగ్రత్త వహించాలన్నారు. మంత్రులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేలా సమగ్ర సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.

30న బాపట్లకు రానున్న దినకర్

బాపట్లకు 20 సూత్రాల చైర్మన్ లంక దినకర్ ఈనెల 30న వస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్లో కేంద్ర పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అందుకు సంబంధించి అధికారులు ఆయా పథకాల అమలు తీరుపై నివేదిక తయారు చేయాలన్నారు. పిపిటి ద్వారా చైర్మన్ కు వివరించాలన్నారు. పథకాల అమలులో జిల్లా ప్రగతిని చూపేలా వివరాలు ఇవ్వాలన్నారు.

ఫిబ్రవరి రెండో వారంలో కాన్ఫరెన్స్

ముఖ్యమంత్రి నేతృత్వంలో మూడోదఫా కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఫిబ్రవరి రెండో వారంలో జరుగుతుందని అధికార సమాచారం అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో రెండు కాన్ఫరెన్స్‌లలో 36 శాఖల పై రెండు రోజులు పాటు సమీక్ష జరగడం వలన జిల్లాపై పూర్తిగా వివరించే అవకాశం లభించలేదని అన్నారు. ప్రస్తుతం 36 శాఖల సెక్రటరీలు ప్రజెంటేషన్ అంశాలను తయారు చేసి ముందుగా జిల్లా కలెక్టర్లకు అందజేస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో సమస్యలు చెప్పుకోవడానికి, జిల్లా గురించి వివరించడానికి అవకాశం కల్పిస్తారని అన్నారు. అభివద్ధి కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలతో జిల్లా మొదటి స్థానంలో ఉంచేందుకు అధికారులు కషి చేయాలన్నారు. అధికారులు స్పందించకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. డేటా తయారు చేసే క్రమంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో చర్చించి లోటుపాట్లు లేకుండా నివేదిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా శాఖల అభివద్ధి పనుల కోసం భూసేకరణ పై రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి మరియు జిల్లా సంయుక్త కలెక్టర్‌లతో చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. విశేష సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ సంస్థలో సభ్యత్వ నమోదును లక్ష్యాలను బాపట్ల, చీరాల మున్సిపల్ కమిషనర్లు చేరుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డిని జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ప్రతి మండలంలో 50 మందికి తగ్గకుండా ఎండిఓలు సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. ఇంటింటా సంక్రమించే వ్యాధుల పై ప్రతి మండలంలో, గ్రామాలలోనూ ఎం పీ హెచ్, ఏఎన్ఎంలు సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. అందుకుగాను ఆయా వైద్య సిబ్బందికి ఇతర విధులను కేటాయించకుండా మండల అధికారులు జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.